

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

బుధవారం

05 నవంబర్ 2025 పేజీలు : 08


మరోసారి రైతుల కోసం..
## జైలుకైనా వెళ్తాను
**మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి**

*ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :*



రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సక్రమంగా యూరియా పంపిణీ చేయని పక్షంలో రైతుల పక్షాన పోరాటం చేస్తూ మరోసారి కూడా జైలుకు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నానని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మంగళవారం బ్రహ్మదేవి గ్రామపంచాయతీలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా డా.వైఎస్ఆర్ విగ్రహం వద్ద -మిగతా 2లో



■ ప్రమాదపు అంచున
## చిన్నారుల చదువులు

- పెచ్చులూడే భవనంలోనే ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రం నిర్వహణ
- ఎప్పుడే ప్రమాదం జరుగుతుందోనని చిన్నారుల తల్లిదండ్రులు ఆందోళన




*జలదంకి, మేజర్‌న్యూస్ :*

జలదంకి మండలం అన్నవరం గ్రామంలో మెయిన్ ప్రాథమిక పాఠశాల, మెయిన్ అంగన్వాడీ కేంద్రంలో భవనాలు శిధిలావస్థకు వచ్చాయి. పెచ్చులు ఊడుతుండంతోపాటు ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని చిన్నారులతోపాటు తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రాథమిక పాఠశాలకు సరైన తరగతి గదులు లేవు. ఉన్న తరగతి గదులు శిథిలావస్థకు చేరాయి. అవి ఎప్పుడు ఊడి పడిపోతాయోననే భయాందోళనలు నెలకొన్న పరిస్థితి దాపురించింది. ఇక అంగన్వాడి భవనం కేంద్రమైతే మరీ అధ్వాన్నంగా తయారైంది. దీంతో అంగన్వాడి చిన్నారులను కూడా ప్రాథమిక పాఠశాల భవనంలోనే చదువులు చెబుతున్నారు. అయితే ఆ భవనం కూడా కిటికీలు, తలుపులు సరిగా లేకపోవడంతో పాటు ఎప్పుడు కూలుతుందోనని గ్రామస్తులు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. కిటికీల నుండి విష జంతువుల కూడా తరగతి గదుల్లోకి అప్పుడప్పుడు వస్తుండడంతో చిన్నారులు భయపడుతున్నారు. పాఠశాల భవనాలు ఇలా ప్రమాదపుటంచున ఉండడంతో విద్యార్థుల తల్లిదండ్రులు, తమ చిన్నారులను -మిగతా 2లో



గర్భస్త లింగ నిర్ధారణ పరీక్షలు అరికట్టేందుకు..
## డెకాయ్ ఆపరేషన్లు

- ఆకస్మిక తనిఖీలు కూడా ఎక్కువగా చేపట్టాలి
- జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా



*నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :*

జిల్లాలో గర్భస్త నిర్ధారణ పరీక్షలు అరికట్టేందుకు డెకాయ్ ఆపరేషన్స్, ఆకస్మిక తనిఖీలు ఎక్కువగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా అధికారులను ఆదేశించారు.

మిగతా 02లో

భక్తులు తరలివచ్చి కార్తీకమాస
## లక్ష దీపోత్సవాన్ని విజయవంతం చేయండి


02 పేజీలో

ఈనెల 6, 7, 8వ తేదీల్లో నగరంలోని విఆర్సీ మైదానంలో జరిగే కార్తీక మాస లక్ష దీపోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దంపతులు కోరారు.

జిల్లావ్యాప్తంగా దేవాలయాల్లో
## పటిష్ఠ భద్రత చర్యలు
**జిల్లా ఎస్పీ డాక్టర్ అజిత వేజెండ్ల**



కార్తీక పౌర్ణమి సందర్భంగా బుధవారం జిల్లా పరిధిలోని ప్రముఖ శివాలయాలు, పవిత్ర దేవాలయాలు తదితర ప్రాంతాలలో భక్తుల రద్దీ అధికంగా ఉండే అవకాశం ఉన్న నేపథ్యంలో జిల్లా పోలీస్ శాఖ పటిష్ట భద్రత చర్యలు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ అజితా వేజెండ్ల మంగళవారం తెలియజేశారు.

వివరాలు 2లో

## భక్తులు తరలివచ్చి కార్తీకమాస

# లక్ష దీపోత్సవాన్ని విజయవంతం చేయండి





నెల్లూరు అర్బన్/క్రైమ్, మేజర్‌న్యూస్ : ఈనెల 6, 7, 8వ తేదీల్లో నగరంలోని విఆర్సీ మైదానంలో జరిగే కార్తీక మాస లక్ష దీపోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దంపతులు కోరారు. ఈ మేరకు మంగళవారం విఆర్సి మైదానంలో జరుగుతున్న ఏర్పాట్లను వారు పరిశీలించారు. ఇప్పటివరకు 80 నుంచి 85 శాతం పనులు పూర్తయ్యాయనీ, చివరి దశ పనులు మాత్రమే మిగిలాయన్నారు. యాగశాల, మెయిన్ స్టేజీ, నమూనా ఆలయాల నిర్మాణ పనులు పూర్తయ్యాయని చెప్పారు. 5వ తేదీ కల్లా అన్ని పనులు పూర్తి చేసేలా లక్ష దీపోత్సవ కమిటీ సభ్యులు పని చేస్తున్నారని చెప్పారు. కార్తీక మాసంలో వెలిగించే దీపాలు మన జీవితాల్లో చీకట్లను తొలగిస్తాయని, కార్తీక మాసం ఫలాలను ప్రజలందరికీ చేర్చాలన్న ఒక మంచి ఉద్దేశంతో లక్ష దీపోత్సవ కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నామని వెల్లడించారు. భక్తులు మహాశివుడికి అభిషేకం చేసుకునేలా అన్ని వసతులు కల్పిస్తున్నామని, ఎవరికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేస్తామన్నారు. భక్తులు ఒక ఆధ్యాత్మిక సంతృప్తితో ఇక్కడ కార్తీక దీపాలు వెలిగించి స్వామివార్లను దర్శనం చేసుకుని వెళ్లాలన్నదే తమ ఆకాంక్ష అని, కావున భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని భగవంతుడి ఆశీస్సులు అందుకోవాలని కోరారు. కార్యక్రమంలో కోడూరు కమలాకర్ రెడ్డి, కేతంరెడ్డి వినోద్ రెడ్డి, బెజవాడ వంశీరెడ్డి, వీరేంద్ర నాయుడు, కార్తీక మాస లక్ష దీపోత్సవ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లావ్యాప్తంగా దేవాలయాల్లో పటిష్ట భద్రత చర్యలు

### జిల్లా ఎస్పీ డాక్టర్ అజిత వేజెండ్ల



నెల్లూరు అర్బన్/క్రైమ్, మేజర్‌న్యూస్ : కార్తీక పౌర్ణమి సందర్భంగా బుధవారం జిల్లా పరిధిలోని ప్రముఖ శివాలయాలు, పవిత్ర దేవాలయాలు తదితర ప్రాంతాలలో భక్తుల రద్దీ అధికంగా ఉండే అవకాశం ఉన్న నేపథ్యంలో జిల్లా పోలీస్ శాఖ పటిష్ట భద్రత చర్యలు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల మంగళవారం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జిల్లా ప్రజలు సురక్షితంగా ప్రశాంతంగా కార్తీక పౌర్ణమి పండుగలను జరుపుకోవాలని ఆమె ఆకాంక్షించారు. భక్తుల భద్రత సౌకర్యం దృష్ట్యా అన్ని సబ్ డివిజన్ల పోలీస్ స్టేషన్ల పరిధిలోని ఆలయాల వద్ద పూర్తిస్థాయి బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా రద్దీ అధికంగా ఉన్న ప్రదేశాలలో క్యూ లైన్ వ్యవస్థలు, పార్కింగ్ సౌకర్యాలు ట్రాఫిక్ నియంత్రణ అంశాలను సమగ్రంగా పర్యవేక్షించాలని, భక్తులు ప్రశాంత దర్శనం చేసుకునే విధంగా క్యూలైన్లలో ఎటువంటి ఆటంకం లేకుండా ఉండేలా మహిళలు వృద్ధులు చిన్నపిల్లల కోసం ప్రత్యేక సదుపాయాలు కల్పించాలని, నిరంతరం గస్తీ ఏర్పాట్లు అధికారులు పర్యవేక్షించాలని ఆమె సూచించారు ఆమె సూచించారు. నది, సముద్రం తదితర స్థానవాటికల వద్ద అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. భక్తుల రద్దీ అధికంగా ఉన్న సమయాల్లో ప్రజలు సహనం పాటించి పోలీస్ సూచనలు పాటించడం ద్వారా దర్శన కార్యక్రమాలు సాఫీగా కొనసాగేందుకు సహకరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అత్యవసర సహాయం కోసం తక్షణమే స్థానిక పోలీస్ స్టేషన్ లేదా డయల్ 112కు కాల్ చేయాలని ఈ సందర్భంగా ఎస్పీ వివరించారు.

## మరోసారి రైతుల కోసం.. జైలుకైనా వెళ్తాను

*(మొదటి పేజీ తరువాయి)*

రాష్ట్రంలో మెడికల్ కళాశాలలు ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ.. కోటి సంతకాల ప్రజా ఉద్యమం కార్యక్రమాన్ని నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు మెట్టా విష్ణువర్ధన్ రెడ్డి సారథ్యం వహించారు. స్థానిక సర్పంచ్ సుధాకర్ హాజరయ్యారు. ఎంపీపీ సుగుణ, జడ్పీటీసీ వెంకటసుబ్బయ్య, మాజీ సర్పంచ్ కట్టా సుబ్రమణ్యం, సర్వేపల్లి, ఆత్మకూరు పరిశీలకులు, రాష్ట్ర కార్యదర్శి పెర్నాటి కోటేశ్వరరెడ్డి, కోఆప్షన్ సభ్యులు షేక్ జమీల్, మైనార్టీ నాయకులు షేక్ మస్తాన్, గ్రామస్తులు విచ్చేశారు. అనంతరం మాజీ మంత్రి డాక్టర్ కాకాణి గోవర్ధన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. పంటపాలెం కేంద్రంగా ఫామాయిల్ ఫ్యాక్టరీల వద్ద దోపిడీ జరుగుతూ.. దౌర్జన్యాలు చేస్తున్నారని మాజీ మంత్రి విమర్శించారు. సర్వేపల్లి నియోజకవర్గంలో ప్రతినిత్యం దోపిడీ తప్ప ఇంకేముందని ఆరోపించారు. రాష్ట్రంలో ఆలయాలకు భద్రత లేకుండా పోయిందని, అధికారులను పావులా వాడుకుంటూ వైఎస్ఆర్సిపి నాయకులను ఇబ్బందులు పెడుతున్నారని విమర్శించారు. ప్రతినిత్యం అరెస్టులు, కొట్టడం తప్ప అభివృద్ధి ఎక్కడ ఉందని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వంలో హామీల అమలు లేదని, మోసం తప్ప అభివృద్ధి లేదన్నారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పిన ప్రభుత్వం.. వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మరోసారి సర్వేపల్లి నియోజకవర్గంలో ప్రస్తుత ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పోటీ చేయాలని మాజీ మంత్రి డాక్టర్ కాకాణి సవాల్ చేశారు.

### గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు అరికట్టేందుకు..

## డెకాయ్ ఆపరేషన్లు నిర్వహించండి

నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ : జిల్లాలో గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు అరికట్టేందుకు డెకాయ్ ఆపరేషన్స్, ఆకస్మిక తనిఖీలు ఎక్కువగా నిర్వహించాలని కలెక్టర్ హిమాన్షు శుక్లా అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ వారి ఛాంబర్లో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ చట్టం (పిసి పిఎన్‌డిటి), సహాయక పునరుత్పత్తి సాంకేతికత చట్టం (ఏఆర్‌టి) అమలుపై జిల్లాస్థాయి మల్టీ మెంబర్ అప్రాపెట్ అథారిటీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. గర్భస్థ శిశువులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. లింగనిర్ధారణ పరీక్షలు అరికట్టేందుకు, నిర్వాహకులపై కఠిన తీసుకునేందుకు జిల్లాలో వైద్యశాలలు, స్కానింగ్ సెంటర్లపై డెకాయ్ ఆపరేషన్స్, ఆకస్మిక తనిఖీలు మరింత ముమ్మరంగా నిర్వహించాలన్నారు. స్కానింగ్ కేంద్రాల నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలను తప్పక పాటించాలన్నారు. లింగ నిర్ధారణ పరీక్షలు చేయడమంటే భ్రూణ హత్యలను ప్రోత్సహించడమేనన్నారు. చట్టాన్ని ఉల్లంఘించి లింగ నిర్ధారణ పరీక్షలు చేసే వైద్యులు, స్కానింగ్ కేంద్రాల నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కమిటీ సభ్యులు, ఎన్‌జిఓలు లింగ నిర్ధారణ పరీక్షలను పూర్తిగా అరికట్టడమే లక్ష్యంగా సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు. సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వి.సుజాత, డిఐఓ డాక్టర్ ఏ.ఉమామహేశ్వరి, గైనకాలజిస్ట్ డాక్టర్ ఆండాళ్ భాస్కర్, డిఎస్‌పి కె.సిహెచ్.రామారావు, డెమో కె.కనకరత్నం, ఎన్‌జిఓ కె.కవితారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదపు అంచున

# చిన్నారుల చదువులు



*(మొదటి పేజీ తరువాయి)*

పాఠశాలకు పంపేందుకు కూడా వెనుకడుగు వేస్తున్నారు. చదువుల మాట దేవుడు ఎరుగు తమ చిన్నారులకు ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని వారు ఆవేదన వెలిబుచ్చుతున్నారు. ఈ విషయంపై అటు విద్యాశాఖ అధికారులు, ఇటు ఐసిడిఎస్ అధికారులు సైతం పట్టించుకోకపోవడంపై గ్రామ ప్రజలు విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. నేటి బాలలే.. రేపటి భావితరాలకు ఆదర్శంగా ఉండాలని చెబుతున్న అధికారులు అన్నవరం ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి కేంద్రాలపై దృష్టి పెట్టకపోవడం అత్యంత విచారకరం. ఇప్పటికైనా సంబంధిత అధికారులు విద్యార్థుల చదువులకు ఆటంకం కలగకుండా చూడాలని తల్లిదండ్రులు కోరుతున్నారు

## గిరిజన నాయకుడుపై దాడి - ఎస్పీకి దళిత నేతల విజ్ఞప్తి



వెంకటాచలం, మేజర్‌న్యూస్ : వెంకటాచలంలో గిరిజన నాయకుడు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బదనాపురి గోపాల్‌పై జరిగిన దారుణ దాడి ఘటన కలకలం రేపుతోంది. ఈ సంఘటనపై స్థానిక ఎస్సీ, ఎస్టీ ప్రజా ప్రతినిధులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అదపాల ఏడుకొండలు, కసుమూరు సర్పంచ్ కడివేటి శివ తదితరులు మాట్లాడుతూ.. ఎస్టీ సమాజానికి చెందిన యువ నాయకుడిని అర్ధరాత్రి ఇంట్లో ఉన్న సమయంలో దాడి చేసి గొంతు కోసే ప్రయత్నం చేయడం అమానుషం.కూటమి ప్రభుత్వానికున్న నిర్లక్ష్యం కారణంగానే ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో శాంతి భద్రతలు దెబ్బతిన్నాయి. న్యాయం జరగకపోతే రాబోయే రోజుల్లో శాంతియుత నిరసనలు, అవసరమైతే ఆమరణ నిరాహార దీక్షలు కూడా చేస్తామని స్పష్టం చేశారు. గోపాల్‌పై దాడి చేసిన వారిని తక్షణమే అరెస్ట్ చేసి కఠిన శిక్ష విధించాలి. బాధిత కుటుంబానికి న్యాయం జరిగేంతవరకు మా పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, గ్రామ సర్పంచులు పాల్గొన్నారు.

## శ్రీశైల మల్లికార్జునస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే ప్రశాంతమ్మ



నెల్లూరు, మేజర్‌న్యూస్ : పవిత్ర కార్తీక మాసం సందర్భంగా కోవూరు ఎమ్మెల్యే, టిటిడి బోర్డు సభ్యులు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి శ్రీశైల భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామివారిని దర్శించుకున్నారు. మంగళవారం తెల్లవారు జామున స్వామివారిని దర్శించుకున్న ఆమె.. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు అందుకున్నారు. బంగారు రథానికి పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం కార్తీక మాసాన్ని పురస్కరించుకొని ఆలయ ప్రాంగణంలో దీపాన్ని వెలిగించారు. కార్యక్రమంలో నెల్లూరు డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్, టిడిపి నాయకులు అడపాల శ్రీధర్ రెడ్డి, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు కూడా ఉచిత బస్సు ప్రయాణం కల్పించాలి

## నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జోన్ పరిధిలోని డిపోలలో తిరుగుతున్న బస్సులలో దివ్యాంగులకు కేటాయించిన సీట్లలో వారినే కూర్చునే విధంగా, మహిళలకు ట్రాన్స్ జెండర్ లకు కల్పించిన విధంగానే దివ్యాంగులకు కూడా ఉచిత బస్సు ప్రయాణం కల్పించాలని నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు షేక్ కాలేషా మంగళవారం ఏపీఎస్ఆర్టీసీ నెల్లూరు జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డిని కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆగస్టు 15 స్వతంత్ర దినోత్సవం రోజున మహిళలకు, ట్రాన్స్ జెండర్స్ లకు ఏపీఎస్ ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం కల్పించారు అలాగే దివ్యాంగులను కూడా రాష్ట్ర ప్రభుత్వం ఉచిత బస్సు ప్రయాణం కల్పించాలని అదేవిధంగా దివ్యాంగులకు కేటాయించిన సీట్లలో వారినే కూర్చునే విధంగా ప్రభుత్వం ఆదేశాలు అమలుపరిచే విధంగా ప్రభుత్వం దృష్టికి పై విషయాలను తీసుకొని వెల్లి తమకు న్యాయం చేయాలని ఆర్టీసీ రీజనల్ చైర్మన్‌ను కోరడం జరిగిందని తెలియజేశారు. సానుకూలంగా స్పందించిన చైర్మన్ ప్రభుత్వ దృష్టికి ఈ యొక్క దివ్యాంగుల సమస్యలు తీసుకువెళ్లి తమకు న్యాయం చేస్తామని చెప్పడం జరిగిందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్పిఐ పార్టీ వైస్ ప్రెసిడెంట్ దుంపల సుబ్బారావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ నంబూరు గణేష్, బిజెపి పార్టీ కార్యవర్గ సభ్యులు మారం రెడ్డి రాధారెడ్డి, కంచర్ల సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# భారత్ మహిళా క్రికెట్ జట్టు విజయం.. కేసీసీ శిబిరంలో సంబరాలు



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో ఐసీసీ మహిళల ప్రపంచకప్-2025 ఫైనల్‌లో దక్షిణాఫ్రికాపై భారత మహిళా క్రికెట్ జట్టు చారిత్రాత్మకంగా సాధించిన విజయాన్ని పురస్కరించుకుని, కావలి పట్టణంలో మంగళవారం కావలి క్రికెట్ అసోసియేషన్ క్లబ్ (కేసీసీ) ఆధ్వర్యంలో ఉత్సాహ భరితమైన సంబరాలు నిర్వహించారు. కేసీసీ క్లబ్‌లో జరిగిన ఈ విజయోత్సవం కార్యక్రమంలో కావలి కేసీసీ అధ్యక్షుడు సిద్దు, చిన్నారి మహిళా క్రీడాకారులతో కలిసి కేక్ కట్ చేసి తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిద్దు మాట్లాడుతూ.. నేడు పురుషులతో సమానంగా మహిళలు క్రికెట్‌లో ప్రపంచకప్ సాధించడం దేశానికే గర్వకారణం. ఇది మన దేశంలో మహిళా సాధికారతకు నిదర్శనమని కొనియాడారు. కేసీసీ క్లబ్ ద్వారా షుమారు 70మంది క్రీడాకారులకు శిక్షణ ఇస్తున్నట్లు వారు తెలిపారు. తల్లిదండ్రుల సహకారంతో కేసీసీ అద్భుతంగా రాణిస్తోందని, రాబోయే రోజుల్లో మరింత మంది క్రీడాకారులకు శిక్షణ ఇచ్చి, జాతీయ స్థాయికి ఎదగడానికి కృషి చేస్తామని తెలిపారు. తమ క్లబ్ నుంచి ఇప్పటికే మహేష్, యశ్వంత్, రిషిత వంటి క్రీడాకారులు రాష్ట్ర స్థాయిలో రాణించారని వెల్లడించారు. మరికొంతమంది త్వరలోనే జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. క్రికెట్ స్టేడియంకు ఏ అవసరం ఉన్నా సహకారం అందిస్తున్న ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కెసిసి సభ్యులు రాంబాబు, రఫీ, సుబ్బరామిరెడ్డి, రాజేష్, ఏడుకొండలు, మధుసూదన్, సురేష్, క్రీడాకారులు పాల్గొన్నారు.

# దొంతాలి గ్రామం నందు రచ్చబండ కార్యక్రమం



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు రూరల్ నియోజకవర్గ సమన్వయకర్త ఆనం విజయకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి నుండి గ్రామ స్థాయి వరకు 45 రోజులపాటు కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా నెల్లూరు రూరల్ మండలం లోని దొంతాలి గ్రామం నందు రచ్చబండ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ప్రజా ఉద్యమం సంతకాల సేకరణ కార్యక్రమం నెల్లూరు రూరల్ మండలం నాయకులు, కార్యకర్తలతో కలిసి సేకరించడం జరిగింది. అనంతరం ఆనం విజయకుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. గతంలో రాష్ట్రవ్యాప్తంగా మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలకు 8 వేల కోట్ల రూపాయలు ఖర్చు అయ్యేటువంటి పరిస్థితుల్లో 3వేల కోట్ల రూపాయలతో 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీలను శంకుస్థాపన చేయడం జరిగింది. అందులో 5మెడికల్ కళాశాలలో పూర్తిస్థాయిలో ప్రారంభించడం జరిగింది. ఒక మెడికల్ కళాశాల అధ్యాపకుల నియమించకపోవడం వలన ప్రారంభం కాలేదు. మిగిలిన 11 మెడికల్ కళాశాలలో వివిధ దశల్లో నిర్మాణం జరుగుతూ ఉన్నాయి. ప్రస్తుతం ఈ కూటమి ప్రభుత్వం ఈ 17 మెడికల్ కళాశాలను ప్రైవేటీకరణ చేయడం చాలా దారుణమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు చెవిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, జిల్లా సెక్రెటరీ చండి సురేష్, దొంతాలి గ్రామ కమిటీ అధ్యక్షుడు సిహెచ్ హరిప్రసాద్, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ దొంతాలి గ్రామ నాయకులు ఎన్.రమణయ్య, ఎన్.ప్రదీప్, కొర్ర చిన్న వెంకయ్య, తాలూరి రాజా, సాదేపల్లి ఏడుకొండలు, సాదేపల్లి కిషోర్, మల్లీ, వెంకటేశ్వర్లు, బెల్లంకొండ రామ్మూర్తి, కండిగ ప్రసాద్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సీఐటీయు ఆల్ ఇండియా మహాసభల కరపత్రాలు పంపిణీ

## రోడ్డు మార్జిన్ వ్యాపారస్తుల సంక్షేమ సంఘం



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** రోడ్డు మార్జిన్ వ్యాపారస్తుల సంక్షేమ సంగం సిఐటియు నెల్లూరు రూరల్ కమిటీ ఆధ్వర్యంలో అయ్యప్ప గుడి నుంచి కొండాయపాలెం గేట్ వరకు రోడ్డు మార్జిన్‌లో చిన్న చిన్న వ్యాపారాలు పాలు పూలు కాయగూరలు పండ్లు టైర్ పంచరంగళ్ళు చికెన్ పకోడా ఆటోల్లో ఫ్రూట్స్ అమ్ముతున్న వారిని కలిసి సిఐటియు ఆల్ ఇండియా మహాసభలు డిసెంబర్ 31 నుంచి జనవరి 4వ తేదీ వరకు విశాఖపట్నంలో జరుగుతున్నాయి. ఆ సందర్భంగా జనవరి నాలుగో తేదీ ప్రదర్శన బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుంది. ఈ సభను జయప్రదం చేయాలని కోరడం జరిగింది. ఈ మహాసభలకు ఆర్థికంగా హార్దికంగా సహకరించాలని తోడ్పాటునివ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రూరల్ అధ్యక్షులు ఎం.సుధాకర్ ఉపాధ్యక్షులు పి.నరసింహారెడ్డి పుట్టమ్మ పాల్గొన్నారు.

# పీజీఆర్ఎస్, రెవెన్యూ సమస్యలపై సమీక్ష



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి నియోజకవర్గంలో ఫేస్ టు గ్రామాలలో జరుగుతున్న సందర్భంగా మంగళవారం కావలి ఆర్డిఓ కార్యాలయంలో కావలి తహసిల్దార్లు మండల సర్వేలు విలేజ్ సర్వేర్లు, విఆర్ఓ లతో కలిసి ఈ రెవెన్యూ సబ్జెక్ట్ లపై సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కావలి రెవెన్యూ డివిజన్ డివిజనల్ అధికారి ఎస్.వంశీకృష్ణ హాజరయ్యారు. అనంతరం ఆర్డిఓ మాట్లాడుతూ.. పీజీఆర్ఎస్‌లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కారం ఎలా అందించాలో వారికి దిశ, నిర్దేశాన్ని చేశారు. తగు సూచనలు, సలహాలు చేశారు. అధికారుల సమన్వయంతో పనిచేసి ప్రజలకు త్వరితగతిన సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పరిధిలో ఉన్న రెవెన్యూ సిబ్బంది అందరూ పాల్గొన్నారు.

# ప్రైవేట్ ట్రావెల్స్ నిబంధనలను పాటించాలి



**కావలి, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో ఇటీవల ప్రైవేట్ ట్రావెల్స్ తరచూ ప్రమాదాలకు గురవుతున్నాయి ఇటీవల కాలంలో బెంగళూరు నుండి హైదరాబాద్‌కు వెళ్తున్న ఒక ప్రైవేట్ ట్రావెల్ బస్సు దగ్ధమైపోవడం రాష్ట్రంలో సంచలనంగా మారింది అప్పటినుండి ప్రభుత్వం సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఆదేశాలు అందుకున్న కావలి ఆర్టీవో మురళీకృష్ణ మంగళవారం ఆర్టీవో కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించి మాట్లాడుతూ.. ప్రైవేట్ ట్రావెల్స్ యజమానులు ప్రభుత్వం ఇచ్చిన నిబంధనలు తూచా తప్పకుండా పాటించాలని లేకపోతే కఠిన చర్యలు రెట్టింపు జరిమానాలు వేయడం జరుగుతుందని ప్రజల క్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, ఆ దిశగా ప్రభుత్వం ముందుకు పోవుచున్నది. కాబట్టి ఎక్కడ కూడా ప్రైవేట్ ట్రావెల్స్ వలన నష్టం జరగకుండా చూడాల్సిన బాధ్యత ఉందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ ట్రావెల్స్ యాజమాన్యం, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# నియోజకవర్గ స్థాయి భారత రాజ్యాంగ పోటీలు



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు మంగళవారం నియోజక వర్గస్థాయి భారత రాజ్యాంగ పోటీలు ఎంఈఓ-1 టి.వెంకటేశ్వర్లు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారత రాజ్యాంగంపై విద్యార్థులకు ఇటీవల వ్యాసరచన, వకృత్వ, క్విజ్ పోటీలు పాఠశాల, మండల స్థాయిలో నిర్వహించాం. ప్రతిభ కనపర్చిన విద్యార్థులకు నియోజకవర్గ స్థాయిలో నిర్వహించామన్నారు. ఈ పోటీ పరీక్షలోజలదంకి మండలం బ్రాహ్మణ కాక విద్యార్థిని సిహెచ్ ధరణి, వింజమూరు జడ్పీ ఉన్నత పాఠశాలవిద్యార్థి ఎన్.గురు విగ్నేష్, ఉదయగిరి మండలంగండిపాలెం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని జి సంజన ప్రతిభ కనబరిచారన్నారు. వీరు అసెంబ్లీ స్థాయికి ఎందుకైనారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్జిలుగా ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వి.శ్రీనివాస్, అద్యాపకులు టి.కిషోర్ కుమార్, డివి రమణ, ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్‌ఎంజి శ్రీనివాస్ ప్రధానోపా ధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలి




**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ మున్సిపల్ కార్మికులకు గత 14 రోజుల సమ్మె కాలం వేతనాలు చెల్లించాలని, 60 సంవత్స రాలు నిండిన కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని, చనిపోయిన కార్మికులకు ఎక్స్రేషియా చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూని యన్ సిఐటియు నగరపాలక సంస్థ కమిటీ ఆధ్వర్యంలో కార్పొరేషన్ కార్యాలయం ముందు ధర్నా శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు రూరల్ కార్యదర్శి కే. పెంచల నర సయ్య, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు మనోజ్ కుమార్ మాట్లాడుతూ.. గత రెండు సంవత్సరాల నుండి మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కరించాలని కార్పొరేషన్ కార్యా లయం చుట్టూ తిరుగుతున్న ఏ ఒక్క సమస్య పరిష్కరించడం లేదు. 60 సంవత్సరాలు నిండిన మున్సిపల్ కార్మికులను ఏ ప్రభుత్వం చేయని విధంగా కూటమి ప్రభుత్వం అర్ధాంతరంగా రిటైర్మెంట్ చేసి ఉద్యోగాలు తొలగించడం జరిగింది. గత 20, 30 సంవత్సరాల నుండి వారి పని చేస్తున్న ఒక్క రూపాయి రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించకుండా అర్ధాంతరంగా ఉద్యోగాలు నుండి తొలగించడం దారుణం. అదేవిధంగా చనిపోయినటువంటి కార్మికులు కు ఎక్స్ గ్రేషియా చెల్లించడం లేదు అని వారి వారసులకు ఉద్యోగాలు ఇవ్వడం లేదు అని గత 14 రోజుల సమ్మె సందర్భంగా సమ్మె కాలం జీతాలు చెల్లిస్తామని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే, నగరపాలక సంస్థ కమిషనర్, మున్సిపల్ శాఖ మంత్రి నారాయణతో చర్చించి హామీ ఇవ్వడం జరిగింది. మూడు నెలలు గడుస్తున్న ఇంతవరకు సమ్మె కాలం జీతం చెల్లించలేదని తెలిపారు. ఈ సమస్యల పరిష్కారం అయ్యేంతవరకు ఈ ధర్నా శిబిరాన్ని కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర గౌరవాధ్యక్షులు కత్తి శ్రీనివాసులు, సిఐటియు ఉపాధ్యక్షులు కొండా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# రహదారి భద్రతపై విద్యార్థులకు పలు సూచనలు

- హెల్మెట్, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపరాదు
- ఆత్మకూరు మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ రాములు




**చేజర్ల, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రంలో ఉన్న ప్రైవేటు పాఠశాల లుంబిని విద్యాలయంలో 8వ9వ తరగతి 10వ తరగతి విద్యార్థులకు ఆత్మకూరు మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ రాములు విద్యార్థులకు రోడ్డు భద్రత విషయాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. 19 సంవత్సరాల నిండి పైబడిన వారు మాత్రమే ఏ వెహికల్ అయినా తోలెందుకు అర్హులని ముందుగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉంటేనే వాహనాలు నడిపేందుకు అనుమతి ఉంటుందని విద్యార్థులకు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులు తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమం ద్వారా వాహనాలు నడిపేటప్పుడు సెల్ఫోన్ మాట్లాడకూడదని హెల్మెట్ లేకుండా వాహనాలు నడపకూడదని హెల్మెట్ ధరించి మాత్రమే వాహనాలు నడపాలని వారు పేర్కొన్నారు. అలాగే రైతుల కూడా రంగు వీల్స్ పొలాల దగ్గర మాత్రమే వేసుకోవాలని రోడ్డు పై నడపకూడదని తెలిపారు. అలాగే ఉపాధి వెళ్లే కూలీలు ట్రాక్టర్లో వెళ్ళేటప్పుడు చాలా జాగ్రత్తగా పాటించాలని డోర్లు ఓపెన్ చేసి ఉండకూడదని తెలిపారు. అనంతరం లుంబిని విద్యాలయ బస్సులను తనిఖీలు చేసి డ్రైవర్లకు సూచనలు ఇచ్చారు.

# ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్స్ సమావేశం

**వింజమూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు ఆటల పోటీలను నిర్వహించేందుకు కరస్పాండెంట్స్‌తో సమావేశాలు ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి నియోజకవర్గ అధ్యక్షులు కేవీ రత్నం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశానికి రాష్ట్ర సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నేతాజీ సుబ్బారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎన్.శ్రీధర్ స్టేట్ వైట్ ప్రెసిడెంట్ రమణారెడ్డి జిల్లా గేమ్స్ కన్వీనర్ ప్రభాకర్లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సుబ్బారెడ్డి మాట్లాడుతూ.. 50 లక్షల రూపాయలతో ట్రస్ట్ ఏర్పాటు చేసి వచ్చిన వడ్డీతో ఈ సంవత్సరం నుండి పాఠశాల నియోజకవర్గ, జిల్లాస్థాయి లో ఆటల పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థులకు చదువులు మాత్రమే కాకుండా ఆటల్లో కూడా ప్రోత్సహించాలని ఈనెల 29 తేదీన, నియోజకవర్గ స్థాయిలో, డిసెంబర్ 12వ తేదీన జిల్లాస్థాయిలో నిర్వహించి విద్యార్థులకు బహుమతి ప్రధానం చేయబడుతుందని తెలిపారు. అనంతరం



స్పోర్ట్స్ మీట్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కార్యదర్శి ఉదయ శంకర్‌రెడ్డి కోశాధికారి శ్రీనివాసులు నాయుడు ఇతర కరస్పాండెంట్లో పోలు అంకిరెడ్డి, వాసుదేవ రెడ్డి ఐజాక్, శ్రీనివాసులు, ఇతర పాఠశాలల కరస్పాండెంట్లు తదితరులున్నారు.

# విశ్వనాథరావుపేటలో కోటి సంతకాల సేకరణ



**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం విశ్వనాథరావుపేట పంచాయతీలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ ఏకే సుందర్ రాజ్ ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ సుందర్‌రాజు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీ లను ప్రైవేట్ పరం చేయడాన్ని నిరసిస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు కావలి నియోజకవర్గ ఇంచార్జి ప్రతాప్ కుమార్ రెడ్డి ఆదేశాలతో విశ్వనాథ రావు పేట పంచాయతీలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వరుణ్,గుత్తి సుధాకర్, మధు, బిట్రా రమేష్, బొందు నరేంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కొండ బిట్రగుంటలో అగ్నిప్రమాదం



**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం కొండ బిట్రగుంట గిరిజన కాలనీలో మంగళవారం మధ్యాహ్నం అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఉదయగిరి శ్రీనివాసులకు చెందిన పూరి ఇల్లు అగ్నికి ఆహుతి అయ్యింది. ఒక్కసారిగా మంటలు చేలరేగడంతో స్థానికులు ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు. ఇంటిలోని ఉన్న వస్తువులు పూర్తిగా కాలి బూడిదై సర్వం కోల్పోయామని పంట సాగు కోసం లక్ష రూపాయలు నగదు బీరువాలో భద్రపరిచామని అందులో ఉన్న ఒకటిన్నర సవర వెండి, బంగారం సామానులు బూడిదై కట్టు బట్టలు మిగిలామని కన్నీరు మున్నీరుగా కుటుంబ సభ్యులు విలపించారు.

## ఎంఎస్ఎంఈ చైర్మన్‌ని సత్కరించిన జనసేన నేతలు



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ఎంఎస్ఎంఈ (ఆంధ్రప్రదేశ్ డెవలప్‌మెంట్ కార్పొరేష్) చైర్మన్‌గా విధులు నిర్వహిస్తున్న జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి శివశంకర్ నెల్లూరుకు విచ్చేసిన సందర్భంగా వారికి అపూర్వ గౌరవం లభించింది. ఈ సందర్భంగా జనసేన పార్టీ సీనియర్ నాయకులు నూనె మల్లికార్జున యాదవ్ చైర్మన్ శివశంకర్‌ని అత్యంత వైభవంగా గజమాలతో సత్కరించారు. ఈ సన్మాన కార్యక్రమం పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహాన్ని నింపింది. చైర్మన్ శివశంకర్ మాట్లాడుతూ.. పార్టీ బలోపేతానికి, ఎంఎస్ఎంఈల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో జనసేన నాయకులు పావు జెన్ని చంద్రశేఖర్ రెడ్డి, శ్రీపతి రాము, కాకు మురళి రెడ్డి, వెంకట్ యాదవ్, పేనేటి శ్రీకాంత్, వీర మహిళలు శాంతి కల, నందిని, ఆత్మకూరు నియోజకవర్గ నాయకులు చదలవాడ హరీష్ మరియు మృదుల, సంఘం మండలం నాయకులు, దాడి భాను కిరణ్ ఉదయగిరి నాయకులు భోగినేని కాశీ రావు తదితరులు పాల్గొన్నారు.

## తుఫాన్ కారణంగా దెబ్బతిన్న రోడ్లకు మరమ్మత్తులు



**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం ఇబ్రహీంపేట - బోగోలు బజారుకు వెళ్ళు ఆర్ అండ్ బి రోడ్డు మార్గం ఇటీవల కురిసిన భారీ వర్షా లకు భారీ గుంతలు ఏర్పడి ప్రజలు ప్రమాదాలకు గురి అవుతున్నారని రోడ్డు మరమ్మత్తులకు అధికారులు టెండర్లు వేసి మరమ్మత్తులు నిర్వహిం చే లోపు సమయం పడుతుందని కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి స్ఫూర్తితో తన సొంత నిధులతో మండల ప్రజల పడుతున్న అవస్థలను గమనించి గుంతలను పూడ్చటం జరిగిందని టిడిపి నాయకుడు ఇందుపూరు రామ్మోహన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో బోగోలు మండల టిడిపి అధ్యక్షుడు మాలేపాటి నాగేశ్వరరావు స్వయంగా పాల్గొని చలగ పార పట్టి గుంటలు పూచే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా స్థానిక వ్యాపారస్తులు రామ్మోహన్ రెడ్డికి మాలేపాటి నాగేశ్వరరావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఛాంపియన్ ఫార్మర్స్‌తో వ్యవసాయాధికారుల సమావేశం

**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు మండల పరిషత్ కార్యాలయ సమావేశ హాల్లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఛాంపియన్ ఫార్మర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా వ్యవసాయ అధికారిని సత్యవాణి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వింజమూరు సబ్ డివిజన్లోని నాలుగు మండలాలు అయినా వింజమూరు, కలిగిరి, కొండాపురం జలదంకి మండలాలకు సంబంధించిన ఛాంపియన్ ఫార్మర్స్ హాజరయ్యారు వారి ఉద్దేశించి మాట్లాడుతూ.. ఛాంపియన్ రైతులు వారి పొలాలలో పాటించే నూతన వ్యవసాయ పద్ధతులను గురించి వివరించారు. రోజురోజుకీ పెరుగుతున్న సాంకేతికతను అందిపుచ్చుకొని లాభసాటిగా వ్యవసాయాన్ని చేయాలన్నారు. ప్రస్తుతం వ్యవసాయ రంగంలో అనేకమైన నూతన మార్పులు వస్తున్నాయని ఆ మార్పులకు అనుగుణంగా మనం సాగుకు ఉపక్రమించాలన్నారు. ఎరువుల యాజమాన్యం గాని విత్తన శుద్ధిగాని చేసుకుని వ్యవసాయ అధికారులు సూచనల మేరకు పంట సాగును చేయాలన్నారు. మార్క్ ఫెడ్ డిఎం మాట్లాడుతూ.. యూరియా సరఫరాల గురించి రైతులకు వివరించడం జరిగింది రైతులు విచ్చలవిడిగా యూరియాను వాడకుండా నానో యూరియా ఉత్పత్తులను వాడుకోవాలని




అప్పుడే నాణ్యమైన పంట దిగుబడి వస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ కార్యాలయం నుంచి నర్సోజీ రావు వింజమూరు ఏడిఏ ఎంశేషగిరి, నాలుగు మండలాల వ్యవసాయ అధికారులు అయినా ఏ.వాసు, ఎస్.కె జహీర్, ఎం.శ్రీవాణి, ఎన్.శ్రీహరి నారాయణ, మండల హార్టికల్చర్ అధికారి ఎస్.కె షాహిల్, ఏఈఓలు, విఏఏలు, రైతులు పాల్గొన్నారు.

# ఆలయ పునర్నిర్మాణ శంకుస్థాపనకు సన్నాహాలు



**రాపూరు, మేజర్‌న్యూస్ :** రాపూరు మండలంలోని ప్రముఖ వైష్ణవ పుణ్య క్షేత్రం పెంచలకోనలో శ్రీ ఆదిలక్ష్మి అమ్మవారి దేవస్థాన పునర్నిర్మాణ కార్య క్రమానికి సంబంధించిన తేదీల ఖరారుపై చర్చించేందుకు దేవస్థానం కార్య నిర్వాహణాధికారి, ఆలయ ప్రధాన పురోహితులు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని అమరావతిలోని ఆయన ఛాంబర్‌లో కలవడం జరిగిందని దేవస్థానం ఈఓ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు ఆలయ పునర్నిర్మాణానికి సంబంధించిన వివరమైన ప్రణాళికా రూపకల్పన (టెంపుల్ మాస్టర్ ప్లాన్)ను మంత్రికి సమర్పించి, ఆలయ విస్తరణ, మండపనిర్మాణం, గర్భగృహ పునర్నిర్మాణం, ప్రాకారాలు, యజ్ఞశాల, గోపుర నిర్మాణం తదితర అంశాలను వివరించారు. కార్యనిర్వాహణ అధికారి మంత్రి ఆనంకు వివరిస్తూ శ్రీ అమ్మవారి ఆలయ పునర్నిర్మాణం ఆధ్యాత్మికంగా, సాంస్కృతికంగా ఎంతో ప్రాధాన్యం కలిగిన విషయం అని, దేవాదాయశాఖ పర్యవేక్షణలో ఈ పనులు నాణ్యతతో, శ్రద్ధగా పూర్తిచేసే దిశగా అధికారులు ఉన్నామని మంత్రికి తెలిపారు. అలాగే సీజీఎఫ్ (కామన్ గుడ్ ఫండ్) నిధుల ద్వారా ఆలయ పునర్నిర్మాణ పనులు శ్రీకారం చుదుతున్నట్లు తెలిపారు. త్వరలోనే ప్రాజెక్టు రూపకల్పనకు తుది ఆమోదం పొందిన అనంతరం శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించనున్నట్లు కార్యనిర్వాహణాధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయశాఖ అధికారులు, ఇంజనీరింగ్ విభాగ అధికారులు, పురోహితులు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయాలల్లో స్వామివార్ల విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు

**జలదంకి, మేజర్‌న్యూస్ :** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా జలదంకి మండలం సోమవారప్పాడు గ్రామంలో నవంబర్ 4 నుండి ప్రారంభమై 7వ తేదీ వరకు జరుగుతున్న శ్రీ గంగా పార్వతి సమేత శ్రీ సోమనాథ స్వామి, గణపతి, సుబ్రహ్మణ్యం స్వామి, చండీస్వర్, శ్రీ షిరిడి సాయిబాబా, దత్తాత్రేయ, శ్రీ రాఘవేంద్ర స్వామివార్ల నూతన ఆలయ శిలా ధ్వజ స్థంభ, హనుమ, నవగ్రహ, నందీశ్వర్, సింహ విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు చేవూరు జనార్ధన్ రెడ్డి, సులోచనమ్మ దంపతులు ఆధ్వర్యంలో జరుగుతున్నాయి. ప్రముఖ పారిశ్రామికవేత్త, చేవూరు జనార్ధన్‌రెడ్డి, ఎంతో ప్రతిష్టాత్మకంగా తన సొంత గ్రామంలో కోట్లాది రూపాయలతో నూతన ఆలయాలను నిర్మించి ఆధ్యాత్మిక శోభకు సోమవరప్పాడు గ్రామాన్ని తీర్చిదిద్దేందుకు తన వంతు కృషిగా నూతన ఆలయాలను నిర్మాణం చేపట్టి ఉదయగిరి నియోజకవర్గ ప్రజలకు, ఆదర్శంగా నిలిచాడు. నూతన ఆలయాల ల్లో విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు వేద పండితుల మంత్రో చరణాలు, మంగళ వాయిద్యాలు,



భక్తుల కోలాహలం నడుమ నవంబర్ 4 నుండి 7వ తేదీ వరకు అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రతిష్ఠాత్మకంగా మహోత్సవాలను నిర్వహిస్తున్నట్లు చేవూరు జనార్ధన్‌రెడ్డి తెలిపారు. ఈ మహోత్సవ కార్యక్రమాలకు ఈ మహోత్సవాలకు జిల్లా నలుమూలల నుండి భక్తులు, ప్రజలు స్వామివార్ల లని దర్శించుకొని వారి అనుగ్రహకు పాత్రులు కాగలరని మనస్ఫూర్తిగా కోరుతూ అందరికీ విన్నవించుకుంటున్నానని ఆయన పేర్కొన్నారు. ఈ మహోత్సవ కార్యక్రమాలకు నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్, ప్రవీణ దంపతులు విశిష్ట అతిథులుగా హాజరుకానున్నట్లు జనార్ధన్ రెడ్డి తెలిపారు. అలాగే జిల్లా, రాష్ట్రానికి చెందిన పలువురు రాజకీయ నాయకులు ఈ ఉత్సవాలకు హాజరుకానున్నట్లు అయినా తెలిపారు. అలాగే జిల్లా నలుమూలల నుండి టిడిపి, జనసేన, బిజెపి నాయకులు ఈ ఉత్సవాలకు హాజరవుతున్నట్లు ఆయన వివరించారు.

# జిల్లా స్థాయి చెకుముకి పోటీలకు విద్యార్థులు ఎంపిక

**రాపూరు, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో రాపూరులోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన చెకుముకి సంబరాలు-2025 సైన్స్ ఫెస్ట్ మండలస్థాయి పోటీల్లో రాపూరు జెమ్స్ స్కూల్ కు చెందిన ఎస్.గీతిక, ఎస్.జోషిత, ఎం.కీర్తన తదితర విద్యార్థులు జెమ్స్ గ్రూప్‌గా పాల్గొని మండల స్థాయిలో ప్రథమ స్థానం సాధించి అద్భుత ప్రతిభను చాటారు. విద్యార్థులు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హరిప్రసాద్ రెడ్డి చేతుల మీదుగా ప్రశంసపత్రాల జెమ్స్ విద్యార్థులు అందుకున్నారు. మండల స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థులు ఈనెల 23న జరిగే జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ ఫెస్ట్ పోటీలకు ఎంపికయ్యారు. జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను జెమ్స్ స్కూల్ కరెస్పాండెంట్ మునేంద్రరెడ్డి



అభినందించి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జెమ్స్ పాఠశాల బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# గోలగమూడిలో రైతులకు యూరియా పంపిణీ



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** వెంకటాచలం మండలం గోలగమూడి గ్రామంలో సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పీఏసీఎస్ చైర్మన్ రావూరు రాధాకృష్ణమ నాయుడు రైతులకు యూరియా, యూరియా కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులకు పార్టీ తేడా లేకుండా యూరియా అందజేస్తామని తెలిపారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి రైతుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్వేపల్లి కెనాల్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ చల్లా నాగార్జున రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ ఆస్తోటి నాగరాజు, వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీదేవి, మండల వ్యవసాయ అధికారి హరి కరుణాకర్ రెడ్డి, నాయకులు పాకాల శ్రీనివాసులు, కొర్రకూటి రవి నాయుడు, కొర్రకూటి పార్థసారథి, ఈదర శ్రీనివాసులు, బొనిగల దామోదర్, పొట్టెల్లా మనోహర్, తుపిలి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యాసరచన విజేతలకు బహుమతులు




**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** ఏపీ జెన్కో థర్మల్ కేంద్రం పరిధిలోని స్కూలు విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రధాన కార్యక్రమం మంగళవారం జరిగింది. థర్మల్ కేంద్రంలో నిర్వహించిన విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు ముగిసినాయి. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు పై పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ఇచ్చారు. ప్రాజెక్టు చీఫ్ ఇంజనీరు జగన్నాథం తన చేతుల మీదుగా బహుమతులు ఇవ్వడం జరిగింది. విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్



**చేజర్ల, మేజర్‌న్యూస్ :** చేజర్ల జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మంగళవారం చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ పరీక్షకు మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు ఉన్నత పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పరీక్షలో మండల స్థాయిలో ప్రభుత్వ పాఠశాలల్లో జిల్లా ప్రజా పరిషత్ పాఠశాల చేజర్ల విద్యార్థులు జి.పవిత్ర పదో తరగతి, ఎం.నవ్యశ్రీ తొమ్మిదవ తరగతి, సిహెచ్ హేమలత 8వ తరగతి వారు ప్రథమ స్థానం సాధించారు. అదేవిధంగా ప్రైవేటు పాఠశాలల్లో లుంబిని విద్యాలయం చేజర్ల ప్రథమ స్థానం సాధించింది. మండల స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన యు. హేమతేజ, ఎస్.వందన, షేక్ అలీ అజహర్ ఈ రెండు పాఠశాలల విద్యార్థులు జిల్లాస్థాయిలో జరిగే చెకుముకి టాలెంట్ టెస్ట్‌కు అర్హత సాధించారు. వారికి చేజర్ల ప్రధానోపాధ్యాయులు ఆర్.శ్రావణ్, ఉపాధ్యాయులు, వివిధ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులందరికీ సర్టిఫికెట్స్, బహుమతులు అందజేశారు.

# సమగ్రవ్యవసాయ విధానాలపట్ల అందరు అవగాహన పెంచుకోవాలి




**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** సమగ్ర వ్యవసాయ విధానాలను గురించి విజేతరైతులు (ఛాంపియన్ ఫార్మర్స్) తగినంతగా అవగాహన పెంపొందించుకోవాలని, ఆ వివరాలను తమ సాటి తమప్రాంత రైతులకు వివరించి వారికికూడా అవగాహన పెంపొందించాలని శాస్త్రవేత్త సురేఖాదేవి కోరారు. వ్యవసాయసాంకేతిక యమాన్య సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం ఆత్మకూరులోని వ్యవసాయమార్కెట్‌కమిటీ ఆవరణలో ఏర్పాటుచేసిన ఛాంపియన్ రైతుల శిక్షణా కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. ఆత్మకూరు మండల వ్యవసాయాధికారి కె.కిషోర్‌బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సురేఖాదేవి మాట్లాడుతూ.. రైతులు ఈశిక్షణకు సార్థకత చేకూరేలా వ్యవహరించాలన్నారు. పొలంలో దుక్కులను లోతుగా దున్నాలని, తద్వారా కలిగెడి ప్రయోజనాలను ఆమె వివరించారు. నేలకు సరిపడా విత్తనాలను ఎంచుకోవాలని, విత్తనశుద్ధి చేసుకోవాలని, మట్టిని పరిక్షించుకోవాలని, తద్వారా అవసరమైన ఎరువులను వినియోగించుకోవాలని ఆమె సూచించారు. తెగుళ్ళ నివారణకు ముందస్తు జాగ్రత్తలు పాటించాలని, తెగుళ్ళ రకాలు, వాటి నివారణా చర్యలగురించి ఆమె వివరించారు. తెగుళ్ళ సమయంలో పురుగులమందులను కలిపి పిచికారీకి యత్నించే సమయంలో ఆ ద్రావకం వేడిగా ఉంటే వినియోగించరాదని సురేఖాదేవి సూచించారు. పైర్లకు చుట్టూరా రక్షణపంటలు సాగుచేసుకోవాలని, తద్వారా పురుగులను ఇతర పొలంనుండి తమ పొలంలోకి రాకుండా కాపాడుకోగలరని ఆమె తెలిపారు. వరి, వేరుశనగ, శనగ తదితర పైర్లు, తెలుగుళ్ళు ,నివారణా చర్యలు గురించి ఆమె వివరించారు. పురుగుల మందుల్లో వేపనూనె కానీ, వేపచెక్కను నీళ్ళలో కలిపికానీ కలిపి పిచికారి చేయడం ఎంతో ప్రయోజనకరమని ఆమె తెలిపారు. జిగురుఅట్టలు, పురుగులమందుల గురించి, వినియోగం గురించి ఆమె వివరంగా పేర్కొన్నారు. పురుగుల సైజునుబట్టి పురుగులమందును మోతాదు పెంచకూడా మందునే మార్చి వాడాలని ఆమె సూచించారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేకశ్రద్ధతో ఛాంపియన్ రైతులకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, తద్వారా పంటలసాగు, యాజమాన్యం గురించి అందరూ తగిన అవగాహన పెంపొందించుకోవాలని ఆత్మకూరు మండల వ్యవసాయాధికారి కిషోర్‌బాబు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఏఎస్‌పేట మండల వ్యవసాయాధికారి ఎం.సురేష్‌బాబు, డిఆర్‌సి ఏడి వి.గీత, జిల్లా వనరుల కేంద్ర ఏడి రామ్మోహన్‌రావులు ప్రసంగించారు. రైతులకు శిక్షణనిచ్చారు. కార్యక్రమంలో ఛాంపియన్ రైతులు, ప్రకృతివ్యవసాయ ప్రతినిధి పుట్టుబోయిన సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

# భక్తుల సౌకర్యార్థం చెరువువద్ద క్లీనింగ్



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** కార్తీకమాసం కావడంతో భక్తుల సౌకర్యార్థం ఆత్మకూరు చెరువువద్ద అంచుల్లో కంపచెట్లు తదితరాలను తొలగించేందుకు మంగళవారం శ్రీకారం చుట్టారు. రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదేశాలమేరకు స్థానిక తెలుగుదేశం నాయకులు యంత్రం ద్వారా క్లీనింగ్ చర్యలు చేపట్టారు. కార్తీకదీపాలు వెలిగించుకునేందుకు సౌకర్యంగా ఉండాలన్న లక్ష్యంగా ఈ చర్యలు చేపట్టామని టిడిపి నాయకులు పేర్కొన్నారు. ఈ పనులను రాష్ట్ర తెలుగుమహిళ కార్యదర్శి పులిమి శైలజారెడ్డి, కౌన్సిలర్లు సూరా భాస్కరరెడ్డి, కొప్పోలు రమాదేవి, పొడమేకల పెంచలయ్యయాదవ్, మహబూబ్‌బాషా, జిల్లా తెలుగుయువత ఉపాధ్యక్షుడు పిడికిటి వెంకటేశ్వర్లునాయుడు, టీడీపీ నాయకులు కొప్పోలు చిన్నపురెడ్డి, నాగులూరు చిన్నబ్బయ్య, తదితరులు పరిశీలించారు. మంత్రి ఆనంకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

## రోడ్డు గుంటలకు మోక్షం..




**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలో ఇటీవల కురిసిన వర్షాలకు మెయిన్‌రోడ్డు గుంటలమయమై ఉండగా మంగళవారం ఆర్‌అండ బి అధికారులు మరమ్మత్తులకు శ్రీకారం చుట్టారు. రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదేశాలతో అధికారులు నెల్లూరుపాళెం నుండి పట్టణంలోని సోమశిల రోడ్డు సెంటర్ వరకు రోడ్డుకు మరమ్మత్తులు నిర్వహించనున్నారు. మంత్రి చొరవతో ఈరోడ్డుకు మోక్షం లభించిందని తెలుగుదేశం నాయకులు పేర్కొన్నారు. ఈమరమ్మత్తుల పనులను మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి, ఆత్మకూరు నియోజకవర్గ తెలుగుదేశం సీనియర్ నాయకుడు కేతా విజయభాస్కర్‌రెడ్డి, జిల్లా తెలుగుయువత ఉపాధ్యక్షుడు పిడికిటి వెంకటేశ్వర్లునాయుడు, పట్టణ టిడిపి ప్రధానకార్యదర్శి తోడేటి వెంకటయ్య, టిడిపి నాయకుడు ఖాదర్‌బాషా,తదితరులు పర్యవేక్షించారు.

# విద్యార్థులకు క్రీడాసమదుస్తులు పంపిణీ చేసిన డాక్టర్ పోకల రవి



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** విద్యార్థులను విద్యతోపాటు ఆటలు, క్రీడలను ప్రోత్సహించడం అత్యంతావశ్యకమని ప్రముఖ పల్మనాలజిస్ట్, నెల్లూరు డెల్టా హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్, బలిజసేవాఫౌండేషన్ చైర్మెన్ డాక్టర్ పోకలరవి పేర్కొన్నారు. ఆయన మంగళవారం నెల్లూరులోని సుంకుచెంగన్నశెట్టి నగరపాలక ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు తనస్వంత నిధులతో సమకూర్చిన స్పోర్ట్స్ యూనిఫారం దుస్తులను పంపిణీ చేశారు. లాంగ్‌జంప్, హైజంప్‌లకు ఎంపికైన విద్యార్థినిలు కె.మేఘన, విజయలక్ష్మి, మండలస్థాయి కబడ్డి, ఖోఖో, ఇతర అథ్లెటిక్స్‌లో ఎంపికైన వారికి ప్రధానోపాధ్యాయుడు కె.అరవింద్, డాక్టర్ పోకల రవిలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా డాక్టర్ రవి విద్యార్థులకు సీజనల్ వ్యాధులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలను గురించి వివరించి అవగాహన కల్పించారు. అందరూ వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఆరోగ్యం పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు. విద్యార్థులు నాణ్యమైన విద్యతోపాటు ఆటలు, క్రీడల్లో ప్రావీణ్యత సాధించాలని, తద్వారా ఆరోగ్యం, క్రమశిక్షణ, దేహదారుఢ్యం, మానసికోల్లాసం, విద్య, ఉద్యోగాల్లో ప్రాధాన్యత లభిస్తాయని డాక్టర్ రవి పేర్కొన్నారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కూడా విద్యార్థులను ఆటలు,క్రీడలపట్ల ప్రోత్సహించాలని ఆయన సూచించారు. ప్రస్తుతం పోటీలకు ఎంపికైన వారు జిల్లా స్థాయిలో ప్రతిభ చూపి రాణించాలని, విజేతలుగా నిలవాలని డాక్టర్ రవి సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయిని కె.నారాయణమ్మ, ఉపాధ్యాయులు ఎన్.రామ్మోహన్, కమతం సుబ్బారావు, పి.మురళీ, సుబ్బరాయుడు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# మానవతాయజ్ఞం.. ట్రస్ట్ సేవాలసమూహం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** మానవతామహా యజ్ఞంలాగా ఆత్మకూరు, పరిసరాల ప్రాంతాల్లో తమ శ్రీసాంబశివచారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అనేక సామాజిక సేవాకార్యక్రమాలను రెండున్నర సంవత్సరాలుగా నిరంతరాయంగా, విజయవంతంగా నిర్వహిస్తున్నామని ఆత్మకూరు నిత్యాన్నదాత, పలు సామాజికసేవాకార్యక్రమాలు నిర్వాహకులు, శ్రీ సాంబశివచారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్, పారిశ్రామికవేత్త కంచి పరమేశ్వరరెడ్డి పేర్కొన్నారు. ఆయన సామాజికసేవా కార్యక్రమాల్లో గిరిజన వివాహకానుక అనే సరికొత్తపథకాన్ని గురించి వివరించేందుకు ఏర్పాటు చేసిన సమావేశానికి తెలుగుభారతిసేవాసమితి అధ్యక్షుడు సోమవరపు సుబ్బరాయుడు అధ్యక్షత వహించగా కంచిపరమేశ్వరరెడ్డి ప్రసంగించారు. తన చిన్నవయసులో కష్టాలుపడ్డానని, ఆనాడే తనవంతుగా ప్రజలకు సేవలందించాలని, ప్రధానంగా పేదవర్గాల ఆకలితీర్చాలన్న తలంపు కల్గిందిని, అనంతరం తాను కష్టపడి ఉన్నతస్థితికి చేరుకున్నాక తన జన్మభూమికి సేవలందించాలన్న తలంపుతో రెండున్నర సంవత్సరాలక్రితం స్థానిక ప్రభుత్వ జిల్లా వైద్యశాలలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయగా నేటివరకు రోగులు, వారితోపాటు వచ్చే సహాయకులు తదితరులు రోజుకు 8నుండి9వందలమంది అన్నిరకాల కూరలతో భోజనం సమకూరుస్తుండగా దాదాను 5.5లక్షలమంది భోజనాలు చేశారని ఆయన పేర్కొన్నారు. ఏడాదిన్నరక్రితం ఆత్మకూరు పరిధిలో ఎవరు మృతిచెందినా వారి కర్మకాండలకోసం 10వేలరూపాయలవంతున ఆర్థిక చేయూతనిస్తుండగా ఇప్పటివరకు 340మందికి 34లక్షల రూపాయలు అందజేశానని, ఉచిత కైలాసరథం తాను సమకూర్చగా ఇప్పటివరకు 174మంది వినియోగించుకున్నారని, ఉచితంగా ఆరు ఫ్రీజర్‌బాక్సులు సమకూర్చానని, ఇప్పటివరకు 390 మంది వినియోగించుకున్నారని, నిత్యం ప్రజలు తాగునీటికి ఇబ్బందిపడుతుండగా మున్సిపల్ బస్టాండు, జిల్లా హాస్పిటల్ ఎదురుగా, నెల్లూరుపాళెం కూడలిలో శీతలమంచినీటి సౌకర్యం ఏర్పాటు చేసి కొనసాగిస్తున్నానని, అయితే ఈకార్యక్రమాలు తమ బంధుమిత్రులు, స్థానిక తెలుగుభారతిసేవాసమితి సభ్యులు, వివిద స్వచ్ఛంద, ప్రజాసంఘాల వారి సంపూర్ణసహకారంతో విజయవంతంగా సామాజికసేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని పరమేశ్వరరెడ్డి పేర్కొన్నారు. ఈసేవలతోపాటు ప్రతిభ కలిగిన విద్యార్థులకు ప్రోత్సాహక నగదు పారితోషికాలు, విద్యార్థులకు రవాణాకు నగదు సమకూరుస్తూ ఆర్థికఅండదండలందించానని, ఎలాంటి స్వలాభాపేక్ష లేకుండా కుల, మత, రాజకీయాలకతీతంగా తాను వ్యయప్రయాసలతో సామాజిక సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నానని ఆయన పేర్కొంటూ తమ సేవలే తనకు అత్యంత సంతృప్తిఅని, సేవే తృప్తిగా భావించి నిర్వహిస్తున్నానని, తమ సేవల స్ఫూర్తితో మరికొందరు ఇలాంటి కార్యక్రమాలు చేపట్టాలనేదే తన ఆశయమని ఆయన పేర్కొన్నారు.

## సరికొత్త గిరిజనవివాహకానుక నేడే ప్రారంభం

ఆత్మకూరులో వివిద వర్గాలకు తమ ట్రస్ట్ ద్వారా సేవలందిస్తూ పేద గిరిజనులకోసం మరో కొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని, ఈనెల5 బుధవారం ప్రారంభించనున్నామని కంచి పరమేశ్వరరెడ్డి వెల్లడించారు. ఆత్మకూరు ప్రాంతంలో ప్రభుత్వం ఉద్యోగిలేని గిరిజన కుటుంబంలో వివాహం చేసుకునే వధువుకు 10వేల రూపాయలవంతున ఆర్థికసాయమందిస్తానని, వధూవరులకు పెండ్లి దుస్తులను అందజేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈమేరకు నియమావళితో కూడిన కరపత్రాలను విడుదలచేశారు. వధూవరులకు ఇవ్వనున్న దుస్తులను కూడా ఆయన ప్రదర్శించారు. 18సంవత్సరాలు నిండిన పేద గిరిజనవధువులకు గిరిజనవివాహకానుక ద్వారా ఆర్థిక చూయూతనిస్తానని ఆయన వెల్లడించారు. అనధికారికంగా సహజీవనం చేసేవారికి ఈ పథకం వర్తించబోదని, గిరిజనులై, అధికారికంగా వివాహం చేసుకునే వధువులకు తమ సాయమందుతుందని కంచి పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని అన్ని తమ సామాజికసేవా కార్యక్రమాలతోపాటు సద్వినియోగం చేసుకోవాలని పరమేశ్వరరెడ్డి కోరారు. బిజెపి సీనియర్‌నేత, ఆత్మకూరు వ్యవసాయమార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ కుడుముల సుధాకర్‌రెడ్డి, విశ్రాంత ఉపాధ్యాయుడు, తెలుగుభారతిసేవాసమితి గౌరవసలహాదారు వెలిశెట్టి నారాయణరావులు ప్రసంగిస్తూ కంచి సామాజికసేవలను వివరించి కొనియాడారు. ఈ సేవలపట్ల సర్వవర్గాల ప్రజలు ఆనందోత్సాహాలతో ఉంటూ కంచికి జేజేలు పలుకుతున్నారని, ఎంతో సంతృప్తి చెందుతున్నారని వారు పేర్కొన్నారు. ఈసమావేశంలో ట్రస్ట్ ప్రతినిధులు మల్లవరపు జయేంద్రప్రసాద్‌రెడ్డి, శ్రీలత, అచ్చో,లు నరశింహారెడ్డి, తెలుగుభారతిసేవాసమితి ప్రతినిధులు ఎస్.వి.రమణయ్య, ఏ.గోవిందరెడ్డి, కొల్లా వెంకటేశ్వర్లు, కాటా మహేష్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# బోగోలులో ఆత్మ స్వయం సమృద్ధి భారత్ కార్యక్రమం

**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం భారతీయ జనతా పార్టీ కార్యాలయం నందు మంగళవారం అధ్యక్షులు వీరాల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో ఆత్మ నిర్బర్ భారత్ స్వయం సమృద్ధి భారత్ అను కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భారత ప్రధాని నరేంద్ర మోదీ పిలుపుమేరకు స్వదేశీ వస్తువులు ముద్దు ఇతర దేశాలలో వస్తువులు వద్దు అనే నినాదంతో ప్రజలను చైతన్య పరచాలని స్వదేశీ ఎగుమతులు పెంచాలని భారతదేశానికి లాభాలు వచ్చేలా ప్రతి పౌరుడు వ్యవహరించాలని ఇతర దేశాల వస్తువుల వాడకం తగ్గించాలని ప్రతిజ్ఞ ప్రతిజ్ఞ చేశారు. ప్రతి ఇంట స్వదేశీ వస్తువులనే వినియోగించాలని ప్రతి ఒక్కరు ప్రతిజ్ఞ చేయాలనే విధంగా ఇంటింటికీ కరప పత్రాలతో వెళ్లి స్టిక్కర్లు అతికించి ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుండ్లపల్లి భరత్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు నూకసాని శ్రీనివాస్ యాదవ్, మండలం మహిళా అధ్యక్షులు నూకసాని రాజ్యలక్ష్మి, బీజేపీ మాజీ అధ్యక్షులు గుర్రం వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు



గోవిందరాజు, సముద్రాల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి గూపి వెంకటకృష్ణ, ట్రెజరర్ పసుపులేటి సూర్యులు, గూపి గోపాలయ్య, గూపి కొండయ్య, తిరుమల శెట్టి సుధాకర్, రాచూరి కిషోర్, పిర్ల సురేషు, సునీల్, సుబ్బారావు, నాగేశ్వరరావు, ఏసు పాదం, సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కమిషనర్‌ని సత్కరించిన మున్సిపల్ అధికారులు



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో ఇటీవల బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం అల్పపీడనముగా మారి తుఫాన్ ప్రారంభమైంది. సుమారు 60 నుంచి 70 కిలోమీటర్ల వరకు గాలి వీచే అవకాశాలు ఉన్నట్లు వాతావరణ తెలపడంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ముందస్తు చర్యలు తీసుకున్నారు. అత్యధిక వర్షపాతం రాష్ట్రంలో రాష్ట్రంలో కావలి లో మాత్రమే పడడం విశేషం. అయితే అర్బన్ ప్రాంతాల్లో కావలి మున్సిపల్ కమిషనర్ ముందస్తు చర్యలుగా లోతట్టు ప్రాంతాల్లో నివసిస్తున్న హరిజన, గిరిజనులను తుఫాన్ షెల్టర్లకు దగ్గర్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో వారిని ఉంచడం నీటి నిలువలు ఎక్కడ ఉన్న వాటిని తొలగించడం వంటి కార్యక్రమాలు చేయడం, అలాగే లోతట్టు ప్రాంతాల్లో ఉన్న వారిని సురక్షితంగా చేర్చి వారికి కావాల్సిన ఆహారం, నీరు, విద్యుత్ సరఫరాను అందించడం జరిగింది. దివారాత్రులు తమ సిబ్బందితో ముందస్తు చర్యలు తీసుకున్న నేపథ్యంలో తాను చేసిన కష్టానికి ప్రభుత్వం గుర్తించి తుఫాన్ సైక్లోన్ ఫైటర్ అవార్డును ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ అవార్డును అందించారు. మంగళవారం కావలికి వచ్చిన మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్ కుమార్‌ను డీఈ, బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్లు, పురపాలక సంబంధి సత్కరించి ఘనంగా సన్మానించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్ కుమార్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# దత్తత మాసోత్సవాలు నవంబర్ 1 నుండి 31వ తేదీ వరకు

**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ, సాధికారత అధికారిణి బి.హేనా సుజన్ ఆదేశాల మేరకు ఐసిడిఎస్ జిల్లా బాలల సంరక్షణ అధికారి బి.సురేష్ ఐసీడీఎస్ ఆధ్వర్యంలో దత్తత మాసం నవంబర్ 1 నుండి 31వ తేదీ వరకు జరుగుచున్న మాసోచవాలు డిఆర్‌డిఏ ఆఫీసు నందు అందరికీ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల సంరక్షణ అధికారి బి.సురేష్ మాట్లాడుతూ.. మిషన్ వాత్సల్య పథకం శిశు గృహ, జిల్లా ఐసీడీఎస్ కార్యాలయం దగ్గర, నెల్లూరు మాతృత్వం ఒక వరం – దత్తత దానికి మరో మార్గం కేంద్ర ప్రభుత్వం నూతనంగా రూపొందించిన మార్గదర్శకాల ప్రకారం దత్తత పొందుట అతి సులభతరం, దత్తత పొందుటకు సులభ తరమైన ఆరు దశలు, (దత్తత పొందుటకు అవసరమగు ధృవపత్రాలు) పాన్‌కార్డు, ఆదాయ ధృవపత్రం, వయస్సు ధృవీకరణ పత్రం, దంపతుల ఫోటో, నివాస ధృవపత్రం, వివాహ ధృవపత్రం, ఆరోగ్య ధృవీకరణ పత్రం (హెచ్ఐవీ, వీడీఆర్ఎల్, టీబీ, హెచ్‌బీఎస్ఏజీ).

**మొదట దశ :** దత్తత పొందగోరు తల్లిదండ్రులు వారి యొక్క పాన్కార్డు ద్వారా missionvatsalya.wcd.gov.in వెబ్‌సైట్ నందు నమోదు చేసుకొనవలెను.

**రెండవ దశ :** సిద్ధం చేసుకున్న ధృవపత్రాలను వెబ్‌సైట్ నందు వారి యొక్క లాగిన్ ఐడీ ద్వారాంపై రోజుల లోపు అప్లోడ్ చేసి సదరు దత్తత ఏజెన్సీ వారికి గృహ అధ్యయన నివేదిక సమయంలో రూ. 6000/-లు డీడీ సమర్పించవలెను.

**మూడవ దశ :** సదరు దత్తత ఏజెన్సీ వారు గృహ అధ్యయన నివేదికను తయారు చేసే వెబ్సైట్ నందు అప్లోడ్ చేయడం జరుగుతుంది.

**నాల్గవ దశ :** సదరు అర్జీదారునకు బిడ్డను రిఫర్ చేస్తూ వారి మొబైల్‌కు సీఏఆర్ఏ వారి నుండి సమాచారం అందుతుంది. ఆ సమాచరం ప్రకారం 48 గంటల లోపు వెబ్సైట్ నందు లాగిన్ అయ్యి సదరు బిడ్డను నచ్చితే రిజర్వు చేసుకొనవలెను.

**అయిదవ దశ :** రిజర్వు చేసుకున్న బిడ్డను ముప్పై (20) రోజుల లోపు పోలికలు సరిపోల్చుటకు సదరు దత్తత ఏజెన్సీ దగ్గరకు వెళ్లి బిడ్డ నచ్చినదని ఆమోదం తెలియజేసి రూ.50వేలు డీడీ సమర్పించి బిడ్డను పొందవచ్చును.

**ఆరవ దశ :** బిడ్డను పొందిన వారం రోజుల లోపు సదరు దత్తత ఏజెన్సీ వారు దత్తతకు సమర్పించిన ధృవపత్రాలన్నింటిని స్థానిక కుటుంబ జిల్లా కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ కార్యాలయం నందు సమర్పించి దత్తత ఉత్తర్వులు




ప్రతిని పొందవలెను. దత్తతకు తీసుకున్న బిడ్డ సంక్షేమం కొరకు స్థానిక దత్తత ఏజెన్సీకి చెందిన సోషల్ వర్కర్‌చే 2 సంవత్సరాల పాటు ప్రతి 6 నెలలకు ఒకసారి గృహ సందర్శన చేసి ఫాలోఅప్ రిపోర్ట్ను మిషన్ వాత్సల్య పోర్టల్ నందు నమోదు చేయబడును. 4 ఫాలో అప్ సందర్శన సమయంలో ప్రతి సారి రూ.2వేలు డీడీఐ ఫాలోఅప్ రిపోర్ట్ నిమిత్తం దత్తత ఏజెన్సీకు సమర్పించవలెను. ప్రత్యేక దత్తత కేంద్రం జిల్లా మహిళా మరియు శిశు అభివృద్ధి సంస్థ,జిల్లా ఐసీడీఎస్ కార్యాలయం దగ్గర ఉన్న శిశు గృహ వారిని సంప్రదించండి. ఇప్పటి వరకు జిల్లాలోని శిశు గృహ ద్వారా 87 బాలలను దత్తత ఇవ్వటం జరిగింది 0నుండి 6ఏళ్లు పిల్లలు బాలికలు 37, బాలురు 22, 6ఏళ్ళు నుండి 18 సంవత్సరాల పిల్లలు బాలికలు 19 బాలురు 9, మందిని దత్తత కు వెళ్లి కుటుంబ వాతావరణం లో చక్కగా పెరుగుతున్నారు. పిల్లలను దత్తత తీసుకోదలచిన తల్లిదండ్రులు చట్టబద్ధంగా మాత్రమే దత్తత తీసుకోవలయును. అలా కాకుండా మరే ఇతర పద్ధతులలోనైనా పిల్లలను దత్తత తీసుకున్నా అది చట్టరీత్యా నేరం, వారు శిక్షార్హులు. మీరు వద్దు అనుకుంటున్న బిడ్డను రోడ్డు ప్రక్కన, కాలువలోను, చెత్త బుట్టలలోను పడేయవద్దు. అటువంటి బాలలను గుర్తిస్తే వెంటనే కాల్ చేయండి 1098, 181, 100 పథక సంచాలకులు మహిళాభివృద్ధి అండ్ శిశు సంక్షేమ శాఖ, నెల్లూరు, జిల్లా కలెక్టర్, ఛైర్మన్ జిల్లా బాలల పరిరక్షణ కమిటీ, నెల్లూరు గ్రామాల్లో ఇల్లీగల్ అడాప్షన్ జరగకుండా అందరూ చూడాలని ఎక్కడైనా అలా జరిగితే 1098కి కాల్ చేయాలని జిల్లా బాలల సంరక్షణ అధికారి బి.సురేష్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల సంరక్షణ అధికారి బి. సురేష్, డిఆర్‌డిఏ పిడి నాగ రాజుకుమారి, పిఓఎన్ఐసి సిహెచ్ సమత, డిఆర్డిఏ 38 మండలాల ఏపీఎంలు, ఐసిపిఎస్ స్టాఫ్ పాల్గొన్నారు.

## అనధికార నిర్మాణాలు తొలగించిన అధికారులు



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వైఓ నందన్ ఆదేశాల మేరకు 14/3 ఏసీ నగర్ సచివాలయం పరిదిలో అనధికార నిర్మాణాలను టౌన్ ప్లానింగ్ విభాగం సిబ్బంది మంగళవారం తొలగించారు. నిర్మాణాలకు సంబంధించిన స్లాబ్ షట్టర్సులను పట్టణ ప్రణాళిక విభాగం సిబ్బంది సాయంతో తొలగించి అనుమతులు లేకుండా భవనాన్ని పునర్నిర్మిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా రోడ్డు ఆక్రమణలు తొలగింపులో భాగంగా స్థానిక కొత్తూరు అంబాపురం ప్రాంతంలోని బాబా నగర్ పరిసర ప్రాంతాలలో రోడ్డు ఆక్రమణలను కమిషనర్ ఆదేశాల మేరకు తొలగించారు. ప్రభుత్వ, కార్పొరేషన్ స్థలాలు, రోడ్లు, డ్రైను కాలువలను ఆక్రమిస్తూ ఎలాంటి నిర్మాణాలు చేపట్టినా తప్పనిసరిగా చర్యలు తీసుకొని నిర్మాణాలను తొలగించి వేస్తామని ఈ సందర్భంగా కమిషనర్ హెచ్చరించారు.

## మండలంలో కోటి సంతకాల సేకరణ



**చేజర్ల, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి వారి ఆదేశానుసారం చెజర్ల మండలం చిత్తలూరు గ్రామంలో మండల కన్వీనర్ బోయిళ్ల మాల కొండ రెడ్డి, అలాగే గ్రామ నాయకులు వెంకట కృష్ణ, శ్రీనివాసులు ఆద్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని వెంటనే కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణను ఆపి తమ లాంటి పేద బడుగు బలహీన వర్గాల పిల్లలకు వైద్య విద్యను దగ్గర చేయాలని కొరారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

## అర్హత సాధించిన వారిని అభినందనలు



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పీహెచ్ఆర్ జవహర్భారతి కళాశాలలో చదువుతున్న విద్యార్థులైన కే.బాలాజీ, కే.మణికంఠలు ఎస్‌జాఎఫ్ అండర్ 19 నేషనల్ వాలీబాల్‌కు అర్హత సాధించారు. వీరు అక్టోబర్ 10వ తేదీన మధ్యప్రదేశ్‌లో జరిగే పోటీలకు ఎంపిక కాబడ్డారు. వీరిని మంగళవారం జవహర్ భారతి కళాశాల నందు రెక్టార్ వినయ్ కుమార్ రెడ్డి, వంశీ మోహన్, ప్రిన్సిపల్ ఎం.శామ్యూల్ రాజ్, పీడీ బ్రహ్మయ్య వీరిని ఘనంగా అభినందించారు. మధ్యప్రదేశ్లో కూడా విజయం సాధించి కళాశాలకు మంచి కీర్తి, ప్రతిష్టలు తీసుకురావాలని వారిని కోరారు.

## రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా చిన్నబాబు

**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ పరిపాలన సౌలభ్యం కోసం రెవెన్యూ విభాగంలో రెగ్యులర్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా ఇనమాల చినబాబును నియమిస్తూ కమిషనర్ వైఓ నందన్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. 3 నుంచి 9 డివిజన్ల పరిధిలో రెవెన్యూ విభాగంలో ఇన్‌స్పెక్టర్‌గా, ఇన్‌చార్జ్ రెవెన్యూ సూపరింటెండెంట్‌గా విధులను నిర్వహించాలని కమిషనర్ ఆదేశించారు.

# కోటి సంతకాల సేకరణకు విశేష స్పందన

- నగరంలో మొదటగా లక్ష్యాన్ని పూర్తి చేసిన 52వ డివిజన్..
- గడప గడపకు తిరిగి అవగాహన కల్పిస్తూ సంతకాల సేకరణ



**నెల్లూరు బ్యూరో, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగర నియోజకవర్గంలో మొదటగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని పూర్తి చేసిన 52వ డివిజన్ ఇంచార్జ్ మహబూబ్ బాషా వైసిపి నేతలను ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి అభినందించారు. మంగళవారం నెల్లూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సిటీ కార్యాలయంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా.. వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నెల్లూరు నగర నియోజకవర్గంలో మొదటగా పూర్తి చేసిన 52వ డివిజన్ ఇన్‌చార్జ్ మహబూబ్‌బాషాని డివిజన్ కోఆర్డినేటర్ కందుకూరి రమేష్‌తో పాటు పలువురు వైసిపి నేతలను.. వైయస్ఆర్సీపీ నెల్లూరు సిటీ ఇన్‌చార్జ్, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి అభినందించారు. కోటి సంతకాల సేకరణ కార్యక్రమం కింద పూర్తి చేసిన 2వేల పత్రులను పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డికి వారు అందజేశారు. ఇదే స్ఫూర్తితో.. మిగిలిన డివిజన్ నేతలు కూడా పని చేసి కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో నెల్లూరు నగర నియోజకవర్గం ముందుండేలా.. ఉత్సాహంతో పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి, ఆత్మకూరు, సర్వేపల్లి నియోజకవర్గ పరిశీలకులు పెర్నేటి కోటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కార్యదర్శి బకాయి దారులు నేరుగా కలవాలి : కమిషనర్




**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నగరపాలక సంస్థ కమిషనర్ వైఓ నందన్ వారాంతపు సమీక్షా సమావేశంలో భాగంగా రెవిన్యూ విభాగం వారితో కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. రెవిన్యూ కలెక్షన్స్ వసూళ్లు చేయుటకు అవకాశం ఉన్నా కూడా కొంతమంది వసూలు చేయుటలో నిర్లక్ష్యంగా ఉన్నారని ఆగ్రహించారు. అందరూ పరిపాలనా కార్యదర్శి, రెవిన్యూ ఇన్‌స్పెక్టర్లు ప్రతిరోజు ఉదయం 8 గంటలకు ఖచ్చితంగా రెవిన్యూ వసూళ్లకు వారి వారి సచివాలయ పరిధిలో అందుబాటులో ఉండేటట్లు రెవెన్యూ అధికారులు పర్యవేక్షించాలని కమిషనర్ రెవిన్యూ ఆఫీసర్లను ఆదేశించారు. ప్రతి పరిపాలనా కార్యదర్శి బాధ్యతతో పనిచేయాలని, నిర్దేశించిన లక్ష్యాలను వసూలు చేయకపోతే స్థానభ్రంశం తప్పదని హెచ్చరించారు. అలాగే ఎవరికైతే లోక్ అదాలత్ ద్వారా నోటీసులు జారీ చేసినా కూడా పన్నులు చెల్లించక, లోక్ అదాలత్‌కు హాజరు కాని వారికి కోర్టు ద్వారా త్వరలో సమన్లు చేయుటకు తగిన చర్యలు తీసుకొనవలసినదిగా రెవిన్యూ ఆఫీసర్లను కమిషనర్ ఆదేశించారు. నగరపాలక సంస్థ పరిధిలోని రెవెన్యూ బకాయిలు వసూలు చేయడంలో భాగంగా బకాయిదారుల డ్రైనేజీ కొళాయిలు తొలగించాలని, షాపులను మూసి వేయవలసినదిగా కమిషనర్ ఆదేశించారు. ప్రతి కార్యదర్శి బకాయిదారులను నేరుగా కలిసి వసూళ్లకు చర్యలు తీసుకొనవలసినదిగా తెలియజేశారు. నగరంలో ఇప్పటికి పూర్తి అయిన భవనాలను అలాగే అదనపు అంతస్తుల నిర్మాణాలు చేపట్టిన భవనములను అలాగే పూర్తి స్థాయిలో పూర్తి అయిన అపార్ట్మెంట్లు లోని ప్లాట్లు అన్ని టాక్స్ పరిధిలోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ చెన్నుడు టిపిఆర్ఓ వాసు బాబు, రెవిన్యూ ఆఫీసర్లు సమద్, శ్రీనివాసులు, రెవిన్యూ ఇన్స్పెక్టర్లు, అడ్మిన్ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

# స్వచ్ఛ భారత్ స్ఫూర్తితో ముందుకు ఆర్టీసీ

**బస్‌స్టాండ్ పరిసరాల్లో పరిశుభ్రతకు చర్యలు : సన్నపురెడ్డి సురేష్ రెడ్డి**



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** స్వచ్ఛ భారత్ కార్యక్రమం స్ఫూర్తితో, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మార్గదర్శకత్వంలో నెల్లూరు ఆర్టీసీ పరిశుభ్రతను మెరుగుపరిచే దిశగా ప్రత్యేక చర్యలు చేపట్టామని ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన పిలుపు మేరకు ప్రజలందరూ పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. 'ప్రతి ప్రయాణికుడికి పరిశుభ్రమైన వాతావరణంలో ప్రయాణించే హక్కు ఉంది అన్నారు. దాతల సహకారంతో సుమారు ఒక లక్ష రూపాయల విలువైన 80, 50 లీటర్ల డస్ట్‌బిన్లు, డ్రై మోప్స్, వెట్ మోప్స్, వైపర్లు, కలర్ ఊదలు, ప్లాస్టిక్ బకెట్లు వంటి పరికరాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. బస్‌స్టాండ్ పరిసరాలను చెత్త లేకుండా ఉంచడం మనందరి బాధ్యత,' అని సురేష్ రెడ్డి అన్నారు. స్వచ్ఛ ఆర్టీసీ కార్యక్రమం భాగంగా బస్‌స్టాండ్ పరిసరాల్లో డస్ట్‌బిన్లు ఏర్పాటు చేసి, చెత్త పారవేయడానికి తగిన సదుపాయాలు కల్పించామని ఆయన వివరించారు. ఆర్టీసీ సిబ్బంది, స్వీపర్లు, రిసెప్షన్, అనౌన్స్‌మెంట్ సిబ్బందికి పరిశుభ్రతపై అవగాహన కల్పించినట్లు చెప్పారు. 'కస్టమర్లు మన దేవుళ్లు. వారికి ఆలస్యం లేకుండా, ఆత్మీయతతో సేవ చేయడం ప్రతి ఉద్యోగి కర్తవ్యం,' అని ఆయన అన్నారు. స్వచ్ఛ భారత్ కార్యక్రమం భాగంగా క్లీనింగ్ సిబ్బంది, రిసెప్షనిస్టులకు అవసరమైన వస్తువులు అందజేశామని, పరిశుభ్రత పట్ల అవగాహన పెంచడమే లక్ష్యం,' అని స్పష్టం చేశారు. రిసెప్షనిస్టులకు వైట్ కోట్స్ అందజేసి, వారిలో సేవాభావం, శుభ్రత పట్ల చైతన్యం పెంపొందించా మన్నారు. 'నెల్లూరును పరిశుభ్రమైన నగరంగా తీర్చిదిద్దేందుకు అందరూ ఒక్కటిగా ముందుకు రావాలి. ప్రతి ఒక్కరు ఒక టీమ్‌గా పనిచేస్తే నిజమైన స్వచ్ఛ నెల్లూరు సాధ్యమవుతుంది,' అని సన్నపురెడ్డి సురేష్ రెడ్డి పిలుపునిచ్చారు.

## జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి టాలెంట్ టెస్ట్



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని బీసీ కాలనీ జడ్పీ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం నూర్జహాన్ అధ్యక్షతన జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థులకు చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఈ పోటీ పరీక్ష నిర్వహణ ద్వారా విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనలు పెంపొందించడం, సృజనాత్మకతను వెలికి తీయవచ్చు అన్నారు. సైన్స్ ఫలాలు ప్రతి ఒక్కరికి ఉపయోగపడేలా తోడ్పడతాయన్నారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలోజెవివి కోఆర్డినేటర్ షేక్. కరిముల్లా హుస్సేన్, షేక్. సర్దార్, షేక్. అరాఫత్, షేక్. జరీనా, సిబ్బంది పాల్గొన్నారు.

## వీఎస్‌యూలో తెలుగు భాషపై జాతీయ సదస్సు

**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం (వివిఎస్‌యూ) వేదికగా తెలుగు భాష పరిరక్షణ – పరిశోధన – పరివ్యాప్తి అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సు నవంబర్ 5, 6 తేదీల్లో జరగనుంది. సదస్సు కన్వీనర్ డాక్టర్ చిన్నం రాజారామ్ తెలిపారు. ప్రారంభ కార్యక్రమానికి ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాసరావు, ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ఆచార్య సారంగం విజయభాస్కర రావు హాజరుకానున్నారు. డాక్టర్ మేడసాని మోహన్, డాక్టర్ జీవీ పూర్ణ చందు కీలక ఉపన్యాసాలు ఇవ్వనున్నారు. వివిధ రాష్ట్రాల పరిశోధకులు పాల్గొని పత్రాలు సమర్పించనున్నారు.

## బాలికోన్నత పాఠశాల విద్యార్థిని ప్రతిభ

**సఫాక్ త్ర లో బంగారు పతకం**



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరులోని బాలికోన్నత పాఠశాల విద్యార్థిని షేక్ హసీమ ఏడవ తరగతి రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్ ఫెడరేషన్‌లో భాగంగా అనంతపురం జిల్లా ఉరవకొండలోని పాతపేట నందు జరిగిన సఫాక్ త్ర గేమ్స్ నందు తన ప్రతిభ కనపరిచి బంగారు పతకం సాధించిందని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాగలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మా పాఠశాల పీడీ రజనీ విలాషిని ప్రోత్సాహం విద్యార్థులకు అత్యుత్తమ శిక్షణ అందించిందని తద్వారానే ఈ పథకం సాధించడం సాధ్యమైందని ఆమె తెలిపారు. ఆమెతోపాటు ఉపాధ్యాయుని బృందం ఆ విద్యార్థినినీ అభినందించారు.

## మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ అన్యాయం

- పంటపాలెం గ్రామ సర్పంచ్ ఆలపాక శ్రీనివాసులు



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో మెడికల్ కళాశాలలు ప్రైవేటీకరణ చేయడం అన్యాయమని పంటపాలెం గ్రామ సర్పంచ్ ఆలపాక శ్రీనివాసులు విమర్శించారు. మంగళవారం ఆయన ఆధ్వర్యంలో పంటపాలెం గ్రామంలో ప్రజా వైద్యం ప్రజల హక్కు మెడికల్ కళాశాలలు ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ కోటి సంతకాల ఉద్యమ కార్యక్రమాన్ని పార్టీ కార్యకర్తలు నాయకులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి సంతకాల సేకరణ చేయించారు. గ్రామస్తులు స్వచ్ఛందంగా ఈ కార్యక్రమానికి ఆదరణ చూపించారు. అనంతరం సర్పంచి అలపాక మాట్లాడారు. రాష్ట్ర మాజీ మంత్రి డాక్టర్ కాకాణిగోవర్ధన్ రెడ్డి, పార్టీ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి ఆదేశాల మేరకు సంతకాల ఉద్యమం కార్యక్రమాన్ని చేసామని అన్నారు. ప్రైవేటీకరణ అంశాన్ని ప్రజలు తప్పు పడుతున్నారని తెలియజేశారు. కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి పంచలోహ విగ్రహ వితరణ



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి అయ్యప్ప సేవా సమాజానికి పంచలోహాలతో రూపొందించిన శ్రీఅయ్యప్ప స్వామి గ్రహాన్ని మంగళవారంమన ఫౌండేషన్ అధినేత, మాజీ ఏఎంసీ చైర్మన్ మన్నేటి. వెంకటరెడ్డి వితరణగా అయ్యప్ప స్వాములకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అయ్యప్ప మాల ధరించిన భక్త స్వాములు నిత్య పూజాది కార్యక్రమాలు నిర్వహించినందుకు అయ్యప్ప స్వామి విగ్రహం లేకపోవడంతో తనవంతుగా వితరణగా అందించానన్నారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు, అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

## కార్తీక పౌర్ణమి వేడుకలకు ఏర్పాట్లు పూర్తి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా బుధవారం నిర్వహించే వేడుకలకు శివాలయాల్లో ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. గండిపాలెం, ఆర్లపడియ, గుడినరవ, అప్పసముద్రం, ఎర్రబల్లిగడ్డ, లింగాల దొన, ఉదయగిరి శివాలయాల్లో భక్తులు ప్రత్యేక అభిషేకాలు, పూజలు, దర్శనాలు నిర్వహించు కునేందుకు, కార్తీకదీపాలు వెలిగించుకునేందుకు ఇబ్బందులు పడకుండా ముందస్తుగా అన్ని ఏర్పాట్లు చేశారు. ఆలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు.

## డిప్యూటీ ఎంపీడీవో బాధ్యతల స్వీకరణ

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి మండల పరిషత్ కార్యాలయ డిప్యూటీ ఎంపీడీవోగా ఎస్.మోహన్ రావు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన ప్రకాశం జిల్లా మార్కాపురం మండలం రాయవరం గ్రేడ్1 పంచాయతీ కార్యదర్శి గా పని చేస్తూ పదోన్నతి పై ఇక్కడ డిప్యూటీ ఎంపీడీవో గా నియమించబడ్డారు. సందర్భంగా కార్యాలయ సిబ్బంది ఆయనకు అభినందనలు తెలిపారు. ఎంపీడీవో బి.శ్రీనివాసులుకు తన జాయినింగ్ రిపోర్ట్ అందించారు. ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.